'ఈసారి ఖచ్చితంగా 'సారె' తీసుకురావల్సి వుందని ముందుగా ఉత్తరం రాసి పడెయ్ 'స్వప్నా'....'

"సారె' అంటే ఏమిటమ్మమ్మా...." అంది స్వప్న తలాన్చు కొంటూ.

"అవేనే.... అన్నీ.... తీసుక రావల్సినవి వున్నవిగా పండుగ దగ్గరకొచ్చేస్తూ వుందిగా. పోయిన సంవత్సరమంటే ఏదో కాయ కడుపున కాస్తుందని అందువల్ల ఆగిపోయిందనుకో. ఖర్మకాలి ఆ కాయ కాస్తా మధ్యలోనే రాలిపోయె! ఊ.... ఆ సంగతలా వొదిలెయ్‌గానీ .... నువ్ మాత్రం...."

"ఏమని వ్రాయాలి అమ్మమ్మా....?"

"ఓసి పిచ్చిమొఖమా..! అందరిళ్ళ చూస్తూనే వున్నావుగా.. ఒక్కోయింటికి ఒక్కో కొబ్బరిగిన్నె, కాస్త జీడిపప్పు, కలకండ, పసుపు, కుంకుమ వగైరా.... ఇంటింటికీ పంచిపెట్టేది తెలీదా..దటే- అన్నట్లు ఈ కాలపు అమ్మాయివి కాదే నీవు....! ఆడపడుచు వైనందుకు నీవు తొందరపడాలిగానీ.. నే చెప్పేదాన్ని.... అనుకోనేలేదు..: ఇంతకూ మనం ఐదు పండుల యిళ్ళకు తక్కువ కాకుండా పంపాల్సివుందికదా- ఆ పైన మీ ఐదు గురు ఆడపడుచులకు తలా రెండువందల చీర..! పనివాళ్ళకు ఓవంద ధరలో- యిక అత్తగారికి తప్పనిసరికదా ఓ నూట యాభై లోగాని రెండొందల్లోగానీ. ఇక మిగిలింది నేననుకో–నా సంగతికేమొచ్చిం దిలే పెద్దదాన్నని తీసుకొచ్చేది లేనిది వాళ్ల తెలివితేటల్ని బట్టి వుంటుందిలే. బీరువా సోఫాసెట్టు అదేదో స్పాంజి పరుపులు మంచాలూ డైనింగ్ సెట్టు గ్యాసుపొయ్యి స్టీలుసామానుసెట్లు తీసుకొచ్చేది తెలిసే వుంటుంది. లేవే ఎందుకైనా ఒకసారి మనం గుర్తుచేస్తే మంచిది. ఇక పూలూ, పండ్లు సంగతి వేరే చెప్పనక్కర్లేదులే" అంటూ



## సారె-సందడి


ఏకధాటిగా లిస్టు చదువుతున్న అమ్మమ్మ వైపు అదిరిపోతూ చూసింది స్వప్న.

"ఎందుకు అమ్మమ్మా అవన్నీ...? వదినావాళ్ళు వాళ్ళకు కావల్సినవేవో కాశ్మీరులో కాపురం పెట్టేప్పుడు తీసు కెళ్ళారుగా అంత దూరంనుండి దీపావళికి యిక్కడికి రాకపోతేనేం? అసలింతకూ అమ్మకూడ అక్కడే వుందిగా. అటువం టప్పుడు అత్తగారిల్లని యిక్కడికి రావడ

### దౌర్భాగ్యుల సుబ్బమ్మ

మేమిటి?" అంటున్న స్వప్న మాటలు పూర్తి కానీయకుండానే.

"అడ్డు చెప్పకుండా నే చెప్పినట్లు రాసి పడెయ్- నీకు తెలిసినంత మాత్రం నాకు తెలీదనా నీ ఉద్దేశ్యం? ఊళ్లో ఫలానావారి కోడలు ఘనంగా సారె తెచ్చిందంటే ఆ గౌరవం వేరుగా వుంటుందే చుట్టు పక్కల వాళ్ళకంటే మనం తీసేసిన వాళ్ళమా ఏం? మన తాహతుకు తగ్గట్టు తప్పకుండా తీసుకురావాలి!" అంటూ దీర్ఘం తీసింది అమ్మమ్మ.




"వదినా వాళ్ళ తల్లితండ్రుల పరిస్థితులు తెలుసుకదా- మరలాంటప్పుడు అన్నయ్య మీ మాట జవదాటడనే నమ్మకంతో మరీ అంతగా వవారి చేయాలనుకొంటే ఎట్లా అమ్మమ్మా? అసలు వాళ్ళచేత ఖర్చు పెటించి అవన్నీ మనింట్లో పెట్టుకోవాల్సిం దేగా బీరువాలు వగైరా వాళ్ళు తీసుకెళ్ళ రుగా. అందువల్ల అవన్నీ 'ఖచ్చితంగా' అనవసరంకదా అమ్మమ్మా" అని కాస్త గట్టిగానూ కాస్త సావధానంగానూ మాట్లాడేసరికి కోపం బాగా ఎక్కిపో యింది స్వప్నమీద. తన మాటను ఖాతరు చేసేటట్లు లేదని తోచేసరికి :

"ఏం? ఎందుకు తీసుకరారూ? మీనా క్షమ్మ, రామమ్మ వాళ్ళ కోడళ్ళు ఎంతెంత తెస్తారనేది నీ కళ్ళతో నువ్వే చూద్దువులే. మధ్యాహ్నంవచ్చి నాతో యెన్నెన్ని చెప్పి వెళ్ళారు! వాళ్ళలాగే నేనూ తెమ్మని చెప్ప దలచుకొన్నానంతే" అంది నిక్కచ్చిగా చేతులూపి.

"వాళ్ళతో మనకు పంతేమిటమ్మమ్మా. ఇంకా ఆ ఛాందసాలతో సారె పిచ్చితో యెదుటివారికి పిచ్చి పట్టించేట్లు చేయడం యేమీ బాగుండదు. అన్నయ్యేదో ఇంజ నీరుగా తమ బ్రతుకు తాము సలక్షణంగా బ్రతుకుతున్నారు. మరి" అంటూ నసి గింది స్వప్న.

"ఇంజనీరు కాబట్టేనే....తప్పకుండా తీసుక రావాలనేది! హూ....వ్వా! నలుగు రిలో యేమైనా మర్యాదా....? మన్ననా...? లేకపోతే" అని గట్టిగా పలికింది చుర చురా చూస్తూ.

"అయితే అమ్మమ్మా....మరి నాకెం దుకు మీరు అవన్నీ యివ్వలేక పోయారు? మానారప్పుడు ఆ పాత పద్ధతు లన్నిటికీ స్వస్తి చెప్పమన్నారని. ఆ పద్ధతిని తీసెయ్యాలని.నన్నేమీ తీసుక రావొద్దన్నా రని మీరంతా యెంత సంబర పడిపో యారు. ఆ ఖర్చంతా తప్పినందుకు దేవు డికి నాలుగు టెంకాయలుకూడ కొట్టావు కదా. చేసింది మా వారైతే టెంకాయలు దేవుడి కెందుకని నేను తమాషాగా అడి గితే అప్పుడు నీవేమన్నావో గుర్తుందా? ఆ ఏడుకొండలవాడు బుద్ధి పుట్టించబట్టే మీ వారలా అన్నారన్నావు అమ్మమ్మా.. మధ్యతరగతనేది మర్చిపోతే ఎలా?" అని గుచ్చిగుచ్చి చూస్తూ మాట్లాడుతున్న

స్వప్నను అనువైతే మింగేసేట్లుగా చూసింది అమ్మమ్మ.

"అప్పుడూ.... అప్పుడు మన పరిస్థితి వేరు! పుట్టు సంగతి మాట్లాడ్తుంటే పూర్వోత్తరాలు ఎత్తమనలేదు! జరిగిపోయినదాన్ని గురించి విన్నప్పుడు చెప్పమని ఎవ్వరూ ఏడ్వలేదు...." అంది కసిగా అమ్మమ్మ.

"నువ్వు ఏడ్వక్కర్లేదుగానీ యితరుల్ని ఏడ్పించకుండా వుంటేచాలు! నేనిప్పుడే వ్రాస్తా నన్నయ్యకు. మా వారి పద్ధతిని మెచ్చుకోవడం గుర్తు చేస్తూ.... ఆపైన అన్నయ్యకే నిర్ణయాల్ని వొదిలేస్తాను!" అంటూ గర్వంగా చెపున్న స్వప్నను ఎన్నెన్నో తిట్లాలనుకొని ఆ భావాన్నంతా కలిపి పైకి "నీకేం పొయ్యేకాలం!" అని కుదించేసి, "నీవు కాకపోతే యింకెవరూ రాసేవాళ్ళు లేరనా నీ ఉద్దేశం?! ఆ విషయం ప్రస్తావించడమే బుద్ధి తక్కువ" గొణుక్కుంటూ ఆగిపోయింది.

"ఎవర్నో బ్రతిమాలడం ఎందుకుగానీ నువ్వే నేర్చుకొంటే సరిపోతుందిగా వయోజన విద్యకని యిప్పుడు గవర్నమెంటువారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు అమ్మమ్మా" అంది మండేపొయ్యిలో మరో పుల్ల వేసినట్లుగా.

"నువ్వు ఎగతాళి చేసినంత మాత్రాన నాకేం కొరతవుతుందా? తెలిసీ తెలీకుండా మాట్లాడ్డం బాగా నేర్చుకొన్నారు ఈ కాలపిల్లలు!" అంటూ ఈసడింపుగా చూసి తల విసురుగా తిప్పుకొంది అమ్మమ్మ.


"ఔనమ్మమ్మా మనకు భారం తగిలేప్పుడు పద్ధతుల్ని తీసేయడం సంస్కారం-కాని యితరులకు భారం పెట్టేప్పుడు తీసేసిన పద్ధతు లన్నిటినీ సాగుచేయడం, సాగదీయడం సంసారానికి శ్రేయస్సు నిస్తాయనడం చూస్తుంటే స్వార్థం యెదుటివారిని అర్థం చేసుకొనే స్థితిని కోల్పోతుందేమోనన్పిస్తుంది!" నిస్పృహగా శ్వాస వొదిలింది స్వప్న.

అమ్మమ్మ ముఖంలో విచారం ఒక ప్రక్క ఆచారం మరో ప్రక్క తొంగి చూస్తున్నాయి.

స్వప్న ముఖంలోకి సంస్కరణ ఒక ప్రక్క సమాదరణ మరో ప్రక్కనుండి చేరుకొన్నాయి.

"ఆ.... సారె సంగతి యెలా వున్నా.... మీ సారె. వందడి మా.... బాగావేవుంది" అంటూ అప్పటివరకూ వంటింట్లోంచి విన్న సుగుణ వాళ్ళను మార్చి మార్చి చూసింది.

"అక్కా........" అంది స్వప్న! "సుగుణా...." అంది అమ్మమ్మ. ఒకరు మార్చి మరొకరు యేదో చెప్పాలని పిలవడంతో యిద్దరికి సమాధానంగా "ఊ..!?" అనడంతో యెవరికివారు సర్దుకొన్నారు మౌనంగా. స్వప్నకేమో తనను సమర్థిస్తున్నట్లు అమ్మమ్మకేమో తన మాటల్ని లెక్కచేయనట్లనిపించేసరికి ఆ "సారె వందడి" సద్దణిగింది. ●

(ప) మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు